# జ్యోతిష్యం - కర్మ సిద్ధాంతం

'భాం' అంటే కాంతి, కాంతి విజ్ఞానానికి, ఆనందానికి, పరమాత్మకు సంకేతం. దానిలో 'రతి' (ప్రీతి) గలవారే భారతీయులు. కర్మసిద్ధాంతం అంటే (ఈ జన్మలో కాని, పూర్వజన్మలో కాని) తాను చేసిన పనికి ఫలితం తానే అనుభవించాలి అని కొందరి భావన. కాని చేసిన కర్మకు ప్రతిఫలం అనుభవించుట సార్వత్రికంగా నియమం కాదు.

అప్పు చేసినవాడు తీర్చలేకపోతే జైలుకుపోవుట కర్మఫలితంగా భావిస్తే... 'తీర్చుట' అనే ప్రక్రియ జైలుకు పోకుండా కాపాడుతుంది. అనగా పూర్వం చేసిన కర్మకు జాతకంలో శుభఫలితాన్ని తెలుసుకొని దానికి అనుగుణమైన కృషి చేయడం ద్వారా ఫలితాన్ని సంపూర్ణంగా సాధించవచ్చు. వివరంగా చెప్పాలంటే... దానాదికములైన పుణ్యకర్మల ద్వారా శుభఫలితాన్ని పెంచుకోవచ్చు. దుష్టఫలితాన్ని ముందుగా తెలిసికొనుట ద్వారా దానికి వ్యతిరేక దిశలో ప్రయత్నించి దుష్టఫలితాన్ని జయించవచ్చు. లేదా తగ్గించవచ్చు. ఆ దోష ప్రాబల్య శాతాన్ని గమనించి దాన్ని జయించడం శక్యం కాని పక్షంలో చేసుకోవచ్చు" అని వివరించాడు.

కర్మ ఫలితం ఉంటుంది. అది దుష్టమైనదైనపుడు దాని నివారణకు చేసే

కర్మ 3 విధాలు. ప్రారబ్ధం, సంచితం, ఆగామి ప్రారబ్ధం అంటే... పూర్వ జన్మలో మనం చేసిన కర్మను ఫలితం అనుభవించడం ప్రారంభించింది.

**ప్ర - ఆరబ్ధం:** ఇంతకు ముందే ఆరంభింపబడింది. దానిని జయించ శక్యం కాదు. విడిచిపెట్టిన బాణం యొక్క మార్గాన్ని మళ్లించడం అంత సులభం కాదు.

**సంచితం:** సంచిత కర్మ అంటే పూర్వం చేయబడిన నిల్వవున్నది.

**ఆగామి** అంటే రాబోవుకాలంలో అనుభవించుటం ఒక మార్గం అయితే... దానిని నిరోధించుట కొరకు మరో కర్మ చేయుట మరో మార్గం. కావున జాతకంలో ఉన్నది తప్పక అనుభవించాలి అనే విధానం మాత్రం సరియైనది కాదు. బృహజ్జాతక వ్యాఖ్యాత భట్టత్పలుడు "జాతక ఫలితాన్ని అనుభవించుటే తప్పనిసరి అయితే దానిని తెలుసుకొనుట వ్యర్థం. భావి ఫలితాన్ని ముందుగా తెలుసుకొనుటవల్ల రాబోయే దుఃఖం కోసం ఇప్పటినుండి దుఃఖించడం అనే నష్టాలుండటం వల్ల జాతక ఫలితం తెలుసుకోవడమే నష్టప్రదం అవుతుంది. అయితే శాస్త్ర ప్రయోజనం అదికాదు. ఒక కర్మకూ ఫలితం ఉంటుంది. కర్మను కర్మచేతనే జయించాలి. పూర్వం చేసిన కర్మను దానివల్ల వచ్చే ఫలితాన్ని అదృష్టమని, దైవికమని పిలుస్తుంటారు. "విహన్యాద్దుర్బలం దైవం పురుషేణ విపశ్చితా" అనే వ్యాసుని వచనం పూర్వకర్మను ప్రస్తుత కర్మచే జయించవచ్చనే అభిప్రాయాన్ని బలపరుస్తుంది.

మనమిదివరలో చేసిన కర్మననుసరించి మన జననం సంభవిస్తుంది. మన జననం మనచేతిలో లేదు. కానీ, అప్పటి గ్రహస్థితి పూర్వజన్మకు అనుగుణంగా ఉంటుంది. ఆ గ్రహస్థితి ప్రభావం కాలక్రమంలో దశాక్రమాన్ననుసరించి ఆయా భావనలను ప్రేరేపిస్తుంది. ప్రేరేపించబడిన భావనకు స్పందించిన వ్యక్తి తన భావాలననుసరించి ప్రవర్తించకుండా శాస్త్రం, సామాజిక న్యాయం, అనుభవం ఆధారంగా చేసుకొని వివేకంతో ప్రవర్తించి మంచిని పెంచుకోవడం, చెడును తొలగించుకోవడం, చేయవలసి ఉంటుంది.

దోష ఫలితం సిద్ధించే సమయాన్ని జాతకం తెలుపుతుంది. దానిని ముందుగా గుర్తించడం ద్వారా దానిని జయించే అవకాశాన్ని జాతకం కల్పిస్తుంది. లఘు జాతకంలో "యదుపచిత కున్య జన్మని శుభం శుభం తన్య కర్మణః పంక్తిం వ్యం జయతి శాస్త్రమేతత్ తుమసి ద్రవ్యాణి దీపమేవ" అన్నారు వరాహమిహిరుడు. పూర్వజన్మలో చేసిన శుభాశుభ కర్మల యొక్క ఫలానుభవ కాలాలను ఈ శాస్త్రం సూచిస్తుంది. చీకటిలోని వస్తువులను దీపం సహాయముతో గుర్తించినట్లుగా కలుగబోయే శుశాశుభాలను జాతకం ద్వారా గుర్తించి అనుకూల, వ్యతిరేక ప్రక్రియల ద్వారా జీవితాన్ని సుఖవంతం చేసుకొనుటకు ఈ శాస్త్రం సహకరిస్తుంది.

పరిపక్వయ్యేది. మన సత్ప్రవర్తన ద్వారా ఆగామి మంచిగా మలచుకోవచ్చు. మన ప్రతి క్రియల ద్వారా దుష్టమైన సంచిత కర్మను తొలగించుకోవచ్చు. దుష్టదశ వచ్చేవరకు ఆగి దుష్టఫలితాన్ని అనుభవించడం ప్రారంభించిన తరువాత దాన్ని తొలగించుకోవడం అనేది అనారోగ్యం వచ్చాక మందు పుచ్చుకోవడం లాంటిది. జాతకం ద్వారా రాబోయే దుష్ట ఫలితాన్ని ముందుగా గుర్తించి అష్టక వర్గు ద్వారా దాన్ని శాతాన్ని గుర్తించి దుష్ట ఫలితానికి వ్యతిరేకంగా మనం చేయాల్సిన కృషిని అంచనా వేసుకొని ఆధ్యాత్మిక లౌకిక ప్రయత్నం ద్వారా కృషి చేసి దుష్ట ఫలితాన్ని అధిగమించవచ్చు.

ఉదాహరణకి... నిన్న ఒక వ్యక్తిని మనం కొట్టాం. ఈ రోజు అతను మనల్ని కొట్టడానికి పదిమందిని వెంటవేసుకొని వస్తున్నాడు. ఈ విషయాన్ని ముందుగా తెలుసుకొని మనం అతని చేతిలో దెబ్బలు తినటం తప్పనిసరి అని తెలిస్తే... మూడు విధాలుగా అధిగమించవచ్చు. 1. అతను ఎన్నింటికి వస్తున్నాడో తెలుసుకొని అతను వచ్చే సమయానికి ముందే అతనితో వచ్చే బలగం కన్నా ఎక్కువ బలగంతో వెళ్లి 'క్షమార్పణ' చెప్పడం ఒక మార్గం. జాతకంలో ఉన్న దుష్ట ఫలితం యొక్క శాతాన్ని గమనించి దానాదుల ద్వారా దానికన్నా ఎక్కువ పుణ్యాన్ని సంపాదించి గతంలో తాను చేసిన అపరాధాలను క్షమించమని ప్రార్థించేటు వంటిది. ఇది 'దీనిలో సాత్వికత.. ప్రశాంతి వున్నాయి.

(ఇంకావుంది)



డా. ఈడుపుగంటి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

**పేరు** : .............................

**పుట్టిన తేదీ** : .............................

**పుట్టిన సమయం** : .......................

**పుట్టిన వూరు (మండలం)** : .............

**ప్రశ్న** : .............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'

'సూర్య' ఆదివారం

*సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,*

*ఫ్యాక్స్: 040 2360 0024*

sunday@suryaa.com